# దేవుని ఉనికి

ఆలోచనగల అనేకమంది దేవుని ఉనికిని గురించి మరలా మరలా ఆలోచించారు. వారు ఒకవేళ సందేహించకపోతే కూడా, సర్వోన్నతమైన వ్యక్తిని గూర్చిన రుజువుల విషయమై ఆశ్చర్యపడ్డారు. మన నిరీక్షణకు మనం బదులు చెప్పవలసిన వారమైయున్నాం (1 పేతురు 3:15).

నాస్తికులు దేవుడు లేడనే నిర్ణయానికి వచ్చినట్టు వారు చెప్పుతున్నారు. దేవుడు లేడని తెలిసికొనడం ఒకనికి అసాధ్యం. అలాటి ప్రతిపాదన చేసేవాడు సర్వజ్ఞుడైయుండాలి. సర్వోన్నతుడైన వానియందు నమ్మికయుంచడానికి గల కొన్ని కారణాలు ఈ పాఠం చెప్పుతోంది.

## బైబిలు దేవుని ఉనికిని బోధిస్తుంది

బైబిలు యొక్క మొదటి పుస్తకమైన ఆదికాండము, "ఆదియందు దేవుడు" అనే గంభీరమైన ప్రతిపాదనతో ఆరంభమై, దానియంతటిలో ఆయన ఉనికిని ప్రచురిస్తుంది. బైబిలు నమ్మదగిన సాక్ష్యాధారము అని అంగీకరింపని వ్యక్తికి ఈ ఆర్గ్యూమెంట్ (వాదన) విలువైనదిగా కన్పించదు. ఏదియెలాగున్నా, ముందు పాఠంలో, బైబిలు యోగ్యమైన రుజువు అని స్థాపించబడింది – అంగీకరించినట్లయితే, – దాని సాక్ష్యానికి కొంత విలువ ఉంటుంది. గత పాఠంలో బైబిలును నమ్మడానికి గల కొన్ని కారణాలను సూచించాం. బైబిలు మానవాతీత గ్రంథమని, దానిలో బయలుపరచబడిన వాస్తవాలు బయలుపరచ బడితేనే తప్ప మరో విధానంలో వాటిని తెలిసికొనే వీలులేదని గుర్తించాం. బైబిలు మానవాతీత గ్రంథమని సాధ్యమైన చోటల్లా నిరూపించబడింది. పంచేంద్రియములచే నిరూపించలేని సంగతులను అంగీకరించడానికి మనం సిద్ధంగా ఉండాలి. బైబిలు తన సాక్ష్యాన్ని సమర్థవంతంగా రుజువు చేసుకుంది గనుక, దేవుని ఉనికిని ప్రకటించడంలో అది సత్యమే చెప్పుతున్నట్టు నేను నమ్ముతున్నాను. దేవుడు ఉన్నాడని నేను నమ్ముతున్నా.

రూఢిపరచే సాక్ష్యాధారాలు మనకు చాలా లభిస్తున్నాయి. బైబిలుకు వెలుపల దేవుని ఉనికికి ఉన్న రుజువులను ఈ పాఠంలోని మిగిలిన భాగంలో చూద్దాం.

## సర్వోన్నతుని ఉనికిని గూర్చి ప్రకృతి సాక్ష్యమిస్తుంది

"దేవుని యొక్క అదృశ్యలక్షణములు, ... జగదుత్పత్తి మొదలుకొని సృజింపబడిన వస్తువులను ఆలోచించుటవలన స్పష్టపడుచున్నది ..." (రోమా 1:20). "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచు చున్నది" (కీర్తన. 19:1); "నీ చేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా, నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?" (కీర్తన. 8:3, 4) అని కీర్తనల రచయిత అన్నాడు. దావీదు ఎలా చేశాడో మనం కూడా అలాగే అద్భుతమైన ఈ మహా విశ్వాన్ని సర్వే చేయవచ్చు. వాస్తవంగా, దావీదు కాలంలోని మనుష్యునికంటే ఈ విశ్వాన్ని గూర్చి అత్యధికంగా తెలిసికొనడానికి ఆధునిక వసతులున్నాయి. ప్రతి క్రొత్త అన్వేషణ దేవుడు ఉన్నాడనే భావనను బలపరుస్తుంది.

విశ్వంలోగల అపరిమితత్వం మనలను ఎంతగానో ఆకర్షించునదై ఉంది. మనం నివసించే ఈ భూమి అతి పెద్దది, అయినా సూర్యునితో పోల్చితే అది ఒక చిన్న ముక్క లాటిది. సూర్యుని పదిలక్షల ముక్కలుగా తుంచితే, ప్రతి ముక్క భూమికంటె ఎంతో పెద్దగా ఉంటుంది. సూర్యుని వెలుగు, వేడి అనే వాటిలోనుండి రెండువందల కోట్లవ భాగం మాత్రమే భూమి పొందుతుంది.

భూమియొక్క చుట్టు కొలత రమారమి ఇరవై యైదువేల మైళ్లు. సూర్యునినుండి దూరం భూ చుట్టుకొలతకు నాలుగువేల రెట్లు ఎక్కువ ఉంటుంది, లేక 9 కోట్ల 20 లక్షల మైళ్ల దూరం ఉంటుంది. నెప్ట్యూన్ 250 కోట్ల మైళ్ల దూరంలో ఉంది, లేక సూర్యునికి భూమికి ఉన్న దానికంటే ముప్ఫై రెట్లు ఎక్కువ దూరంలో ఉంది. ఆకాశాల్లో అతి పెద్దదైన సిరియస్ అనే నక్షత్రం 51,000,000,000,000,000,000 మైళ్ల దూరంలో ఉంది. ఆల్ఫ సెంన్‌టౌరి అనే ఆకాశంలోని మూడవ పెద్ద నక్షత్రం 20,000,000,000,000,000,000 మైళ్ల దూరంలో ఉంది, లేక సూర్యునికంటే 230,000 రెట్లు అధికమైన దూరంలో ఉంది. ఆకాశపు గోళాలు ఎంతో దూరంగా ఉన్నందున అవి "కాంతి సంవత్సరాలతో" కొలవబడతాయి. వాటిలో కొన్ని భూమికి వేలకొలది కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నట్టు చెప్పబడతాయి. ఆ ఆకాశపు గోళాలలోనుండి కాంతి భూమిమీదికి రావాలంటే, ఒక సెకండుకు 186,000 మైళ్ల దూరం ప్రయాణం చేయగల కాంతికి వేల సంవత్సరాలు పడతాయని దాని అర్థం. గ్రహాలు, ఉపగ్రహాలతో కూడిన మన సూర్య కుటుంబం – ఒక్కటే సూర్య కుటుంబం కాదని ఖగోళ శాస్త్రజ్ఞుల భోగట్టా. సూర్యుడు చుట్టునున్న గ్రహాలవంటివి కోట్లాది ఉన్నట్టు వారు మనకు చెప్తుతారు.

ఆ సంఖ్యకు మనకు అర్థం తెలియదు. మనం గ్రహించలేనంత అతి గొప్పవవి, కాని మహా విశ్వం యొక్క అపరిమిత్వాన్ని గూర్చి మనకు కొంత తెలియజేస్తాయి. మానవుడు కనుగొన్న దానినంతటిని గూర్చి మనం చింతించినప్పుడు, మన మనస్సులో అది నాటుకొంటుంది; గాని, దేవుని మహాత్కార్యాల అంచులను చూసాం. మహా విశ్వం యొక్క

గొప్పతనాన్ని నొక్కి చెప్పాలనుకుని ఒకడు యిలా అన్నాడు: "ఒక చిన్న ఆకు రాలిపోవడంవలన విస్తరించుతున్న అడవి బాధింపబడే దానికంటే, ఎక్కువగా, మనం నివసించే ఈ భూమి వాయు రూపానికి మార్చబడితే ఈ మహా విశ్వం బాధింపబడదు."

అపరిమితమైన ఈ విశ్వం దేవుడున్నాడని గట్టిగా చెప్తుంది. దేవుని యొక్క ఉనికి, శక్తి, జ్ఞానము, మంచితనము ఎల్లప్పుడు ఆకాశపు ప్రకటనలవలన ధ్వనిస్తున్నాయి. వాటి సాక్ష్యము కేవలం సూచన మాత్రమే కాదు; అది ప్రకటన. దేవుని యొక్క ఔన్నత్యాన్ని నీవు చూడగోరితే నక్షత్ర రాసులతో కూడిన ఆకాశమువైపు తేరిచూడు. నక్షత్ర రాసులను వాటి స్థానంలో నిలబెట్టబడడాన్ని, వాటి క్రమాన్ని, గ్రహముల యొక్క కదలికను నీవు గుర్తించినట్టయితే, దేవునియొక్క అనంతతను, జ్ఞానాన్ని, విశ్వాస్యతను నీవు చూడగలవు. అవి కేవలం మహిమను వివరించడం కాదు, అవి దేవుని మహిమనే వివరిస్తున్నాయి! వివేకము కలిగి, మెలకువ కలిగి, స్వాధీనంలో (లేక) అదుపులో ఉంచుకొని, అధ్యక్షత వహించుతున్న సృష్టికర్తను గూర్చి బదులు చెప్పలేని వివాదాలను అవి మనకు అందిస్తున్నాయి. వాటి సాక్ష్యము అన్ని భాషల్లో ప్రకటించబడుతుంది. మరియు ఖండించలేని, త్రోసివేయలేని సాక్ష్యాలైయున్నాయి.

ఏదో ఒకటి ఉంది, ఏదీలేని దానినుండి ఏదో యొకటి రాదు. గనుక ఏదో ఒకటి ఎల్లప్పుడు ఉండే ఉంది. "ఆ ఏదో ఒకటి" అనేదాన్ని బైబిలు దేవుడు అని పిలుస్తుంది.

## ఆరంభము అనే ప్రశ్నకు-బుద్ధి కుశలతగల వానిచే సృజించబడెను అనేది తార్కిక జవాబైయున్నది

"అద్భుతమైన ఈ విశ్వం యొక్క ఆరంభం ఏమైయుంటుంది?" అని మానవ తార్కిక జ్ఞానం అడుగుతుంది. కేవలం రెండు జవాబులకే అవకాశముంది: ఆకస్మిక సంభవం, బుద్ధి కుశలత గలవానివలన కలిగిన సృష్టియా. విశ్వం ఆకస్మిక సంభవంవలన ఏర్పడిందని మనం నమ్మగలమా? మనం మాట్లాడుకొంటూ వస్తున్న ఈ అద్భుతమైన, అనంతమైన మహా విశ్వం ఆకస్మిక సంభవంవలన కలిగిందని చెప్పే సామర్థ్యం ఎవరికుంది? ఏమీలేని దానినుండి ఏదో యొకటి రాదు. ఫలితానికి ఏదో ఒక కారణం కావాలి. భౌతిక ప్రపంచాన్ని ఆకస్మిక సంభవం కలిగించిందంటే నేను నమ్మలేను. అది బుద్ధి కుశలతగల సృష్టికర్త కలిగించిన దానికి ఫలితమేయని నమ్మడానికి మనం కొన్ని కారణాలను ఆలోచన చేద్దాం.

మొదటిది, అసంఖ్యాకములగు పదార్థాలను, జీవ రూపాలను తయారీ చేయడానికి గాను క్రమ పరిమాణంలో ఆయా మూల పదార్థాలు కలపడానికి ఒక నిర్వాహకుణ్ణి కోరుకుంటుంది. ఈ విశ్వంలో 112 ఎరిగిన మూల పదార్థాలున్నాయి. మనం చూచే ప్రతిదీ ఈ మూల పదార్థాలతో నిర్మింపబడినవే. కొన్ని మూల పదార్థాలు ఆయా భాగాల్లో (అనుపాతంలో) కలిపినప్పుడు ప్రత్యేకమైన వస్తువులుగా రూపొందుతాయి. ప్రాణ వాయువు ఒక భాగము హైడ్రోజన్ రెండు భాగాలు కలిస్తే నీళ్లు అవుతాయి. సోడియం ఒక భాగము, క్లోరిన్ ఒక భాగము కలిసి టేబుల్ సాల్ట్ ఔతుంది. దీన్ని ఉదహరించడానికిగాను, ఆంగ్ల భాషకుండే ఇరవైయ్యారు అక్షరాలను గూర్చి ఆలోచించు. ఆయా కాంబినేషన్‌లో

అరేంజ్ చేసి వేలకొలది వ్యత్యాసమైన పదాలను రూపొందింపవచ్చు. ఈ పదాలు పద్యాన్ని, గద్యాన్ని మాత్రమే గాక, వాటితో యుద్ధాన్ని ప్రకటింపవచ్చు. సంధి కూర్చుకొనవచ్చు, వార్తా పత్రిక వ్యాసాలుగా అమర్చవచ్చు, లేదా సాహిత్య సంబంధంగా యింకా ఏ రూపంగానైనా వాటిని కూర్చవచ్చు. ఏదియెలాగున్నా, ఈ అక్షరాలను, పదాలను అమర్చడానికి సూక్ష్మ బుద్ధితో కూడిన తెలివి లేకుండ యిది జరుగనేరదు. అక్షరమాలలోని అక్షరాలు ఒక చోటపడి, అకస్మాత్తుగా షేక్స్పియర్ డ్రామాగా రూపుదిద్దబడుతుందా? అది ఎన్నడు జరుగని పని, అయితే, కేవలం జ్ఞాన రహితమైన ఆకస్మికపు సంఘటనవల్ల మూల పదార్థాలు ఆయా భాగాల్లో కలిసిన దానికి ఫలితంగా ఈ విశ్వం ఏర్పడిందనేది అలాటిదే! అది జరుగనేరదు!

రెండవది, మనలను ఆవరించియున్న విశ్వం వివేకంతో కూడిన ప్రణాళిక, కూర్పు కలిగియున్నట్టు చూస్తాం. ప్రకృతిలోని ప్రతి చిన్న వస్తువులో సహితం పొందిక కన్పిస్తుంది. ప్రతి మంచు కణమూ పరిమాణంలో సరిగ్గా ఉంది. ప్రతి గడ్డి పూచయు చక్కగా క్రమపరచబడిన రసాయన ప్రయోగ శాలయైయుంది. మన దేహం మానవాతీతమైన నిర్మాణ క్రమాన్ని కలిగి ఉంది. భౌతిక కాయమును గూర్చి ఆలోచించే జాగ్రత్తయైన పరిశీలకుడు కీర్తన లేఖకునితో ఏకీభవింపక తప్పదు: “నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి” అని అతడన్నాడు (కీర్తన. 139:14). రెండు వందల ఎముకలు, అయిదు వందల కండరాలు, ఎముకలను చేర్చి బంధించే వెయ్యి లిగమెంట్స్ అనేవి పొందికతో కూడిన ప్లానింగ్, డిజైనింగులను సూచిస్తున్నాయి. వేలకొలది నరములు, వేలాది దమనులు, సిరలు – వేలకొలది గ్లాండ్స్ – అన్ని కలిసి ఏకంగా దేహం యొక్క ప్రయోజనం కొరకు పని చేస్తూ – వివేక యుక్తమైన పన్నుగడను (డిజైన్) తెలుపుతున్నాయి. ఇది ఆకస్మిక సంభవం యొక్క ఫలితమై యుండనేరదు. మానవ దృష్టి (కన్ను) చాకచక్యంగా అనేక విజ్ఞాన సంపుటాలను నింపగల సమాచారాన్నిస్తుంది. కాని మానవ దేహ నిర్మాణమంతా సృష్టికర్త కార్యమని ఒప్పుకోక తప్పదు. ఈ ఒకే అవయవం మీద నరులు తమ జీవిత కాలమంతా పఠించిన తరువాత, దాన్ని గూర్చి వారికి తెలియనిది యింకా ఎంతో ఉందని ఒప్పుకుంటారు.

అలాటి ప్రతిపాదనే మానవ దేహంలోని యితర అవయవములను గూర్చి కూడా చెప్పవచ్చు. భౌతిక అవయవాల నిర్మాణాన్ని గూర్చి కేవలం మానవులకు మాత్రమే పరిమితి చేయనవసరం లేదనుకో. మన చుట్టునున్న జీవరాసులు దేవుని ఉనికికి జవాబు చెప్పలేని వాదాలను కల్పిస్తున్నాయి. ఆకాశ పక్షులు వాటి పరిధిలో నివసించడానికి అనువైన నిర్మాణంతో రూపించబడ్డాయి. సముద్రంలో సంచరించు చేపలు తమ వాతావరణానికి తగిన దేహాలతో అమర్చబడ్డాయి. ప్రాణులలో ఉన్న ప్రతి విధమైన రూపము, ప్రాణంలేని వస్తువులు సహితం కుశలతతో మాదిరిని నిశ్చయించువాడొకడు (డిజైనర్) ఉన్నాడని గట్టిగా సాక్ష్యమిస్తున్నాయి.

మూడవది, విశ్వములోని ధర్మము, క్రమము అనేవి వివేచనగల సృష్టి పక్షంగా వాదిస్తున్నాయి. గ్రహాలు గ్రహ సంచార మార్గాల్లో క్రమబద్ధంగా లెక్కలు కట్టి ఏర్పరచినట్టు తిరుగుతూ ఉంటాయి. భూమి తన ఇరుసుమీద 24 గంటలకు ఒకసారి తనచుట్టు

తాను తిరుగుతుంది. అదే సమయంలో, సూర్యుని చుట్టు గంటకు 72,600 మైళ్ల చొప్పున తిరుగుతుంది. అది ఎల్లప్పుడు నియమించబడిన సమయానికే అక్కడ ఉంటుంది! దాని నియమాన్నిబట్టి అది తిరుగుతుంది. అలాటి క్రమము ప్రతి పరిధిలో ఉంది. అవి మారని సూత్రాలతో ఉన్నందువల్ల ఆకాశ గ్రహాలలో గ్రహణాలు ఎప్పుడు కలుగుతాయో మనుష్యుడు ముందుగా చెప్పగలుగుతున్నాడు. విశ్వం యొక్క ధర్మం క్రమం తప్పనిది. వాటి పర్యవసానాలు అనుభవించకుండ ప్రకృతి ధర్మాలను తాను మీరలేడని నరుడు చేదు అనుభవాలతో నేర్చుకున్నాడు. ఒకవేళ అతిక్రమిస్తే దారుణమైన ఫలితం అనుభవిస్తాడు. అలాటి ధర్మము, క్రమము అనేవి ఆకస్మిక సంభవాల ఫలితం కానేరవు. విశ్వ నిర్మాత ఉండి తీరాలి! పైగా, ఈ ధర్మాలను అమలుపరచడానికి సామర్థ్యంతో కూడిన శక్తి ఉండాలి, ఆ శక్తి బుద్ధి కుశలతగలదై, జ్ఞానం గలదైయుండాలి. విశ్వం యొక్క ధర్మాలు వాటిని నిర్వహించేందుకు సర్వోన్నతమైన శక్తి ఉండాలని సాక్ష్యమిస్తున్నాయి.

నాల్గవది, ప్రాణం యొక్క ఉనికి, సజీవుడగు దేవుని ఉనికిని గూర్చి మాట్లాడుతుంది. ప్రాణానికి మూలమేది? ప్రాణం అనేది ప్రాణంనుండి వస్తుంది గాని, స్వాభావికమైన జీవం (ప్రాణం) ఉండవలసియుంది. దానినే నేను దేవుడు అని పిలుస్తున్నాను. జీవానికి (ప్రాణానికి), దాని ఆరంభానికి ఆయనే ఆలోచింపదగిన వివరణయైయున్నాడు. ప్రాణం యొక్క మర్మాన్ని గ్రహించడానికి చేసే కృషిలో, కట్టకడకు మనం ఆయన వద్దకే రావాలి. ఆయనను దాటి మనం వెళ్లలేం. ప్రాణం ఆకస్మికంగా సంభవించేది కాదు. మొదటి కారణం తప్పక ఉండి తీరాలి.

## ముగింపు

దేవుని చర్యలను మనం సర్వే చేసినప్పుడు, దావీదుతో ఏకీభవించి, "నీవు మనుష్యుని జ్ఞాపకం చేసికొనుటకు వాడేపాటివాడు?" అని అడుగవలసియుంది (కీర్తన. 8:4). ఒక ముక్కమీద జీవిస్తున్న ఒక అణువువంటివాడు, అయినా, ప్రకాశించే నక్షత్రాలన్నిటిని మించి దేవుడు నరునికి ఎక్కువ అక్కర కనుపరచడం దేనికి? ఎందువలనంటే, నరుడు ఆయన స్వరూపంలో చేయబడ్డాడు, మరియు నరుడు నిత్యుడుగా ఉండబోతాడు. విశ్వం అగ్నికి ఆహుతి చేయబడినప్పుడు, లోకాల విధ్వంసంలో మనుష్యుడు చావక బ్రతికియుంటాడు.

దేవునియందు విశ్వాసముంచుతున్నందుకు నేను ఆనందిస్తున్నా. దేవుని ఎరుగక దేవుని విశ్వసింపని వ్యక్తులపై నేను జాలి చూపుతున్నా. జీవిత పోరాటాలను అధిగ మించేందుకు అతడు ప్రబలమైన ఆధారమని దేవుని ఎరిగినవారు ఆయనను విశ్వసించిన వారు కనుగొన్నారు. ఆయన సృష్టించిన ఆకాశములును భూమియు గతించిపోతాయి, ఆయన నిరంతరం నిలిచియుంటాడు. "నీవు ఏకరీతిగా నుండువాడవు నీ సంవత్సరము లకు అంతము లేదు" (కీర్తన. 102:27); "పర్వతములు పుట్టకమునుపు భూమిని లోకమును నీవు పుట్టింపకమునుపు యుగయుగములు నీవే దేవుడవు" (కీర్తన. 90:2). మారుచున్న లేక మార్పు జరిగిన కాలంలో, కృశించిపోయి నాశనకరమయ్యే ఈ లోకంలో స్థిరంగా ఉండే ఆయన కరమును నీవు పట్టుకోవాలని నేను విన్నవించుకొంటున్నా.